క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన నగర కమిషనర్



ప్రశంస పత్రం, జ్ఞాపికను కలెక్టర్‌కు చూపుతున్న కమిషనర్

ఒంగోలు సబర్బన్: జిల్లా కలెక్టర్ పీ.రాజబాబును ఆయన చాంబర్‌లో ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ కే.వెంకటేశ్వరరావు మంగళవారం మార్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చెప్పట్టిన ఈ-వేస్ట్ కలెక్షన్, రీసైక్లింగ్ కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థకు వచ్చిన ప్రశంస పత్రం, జ్ఞాపికను కలెక్టర్‌కు చూపించారు. రెండు రోజుల క్రితం మాచర్లలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రశంస పత్రం, జ్ఞాపిక అందజేసినట్లు కలెక్టర్‌కు వివరించారు. రాష్ట్రంలో గల 123 మున్సిపాలిటీల అందరికన్నా ఒంగోలు నగర పాలక సంస్థ సుమారు 6.4 టన్నుల ఈ-వేస్ట్ కలెక్ట్ చేసి, వాటిని రీసైక్లింగ్‌కి తరలించి మొదటి స్థానంలో నిలిచినందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రశంసించిందన్నారు.

ఎరువుల షాపుల తనిఖీ

కొత్తపట్నం: మండలంలో రెండు ఎరువుల షాపులను ఏవో జి.కిషోర్‌బాబు, ఎస్సై వేముల సుధాకర్‌బాబు కలిసి మంగళవారం ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఎరువులు ఎంత ధరలకు అమ్ముతున్నారు ? ఏఏ ఎరువులు ఉన్నాయి ? ఎక్కువ ధరలకు అమ్ముతున్నారా ? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. వారి దగ్గర ఉన్న బిల్లు పుస్తకం, స్టాక్ రిజిస్ట్రర్‌లను తనిఖీ చేశారు. డీలర్ల దగ్గర ఎరువులు ఎక్కువ ఉంటే, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

మంచి ప్రవర్తనతో క్రైస్తవుడిగా జీవించు


ఒంగోలు మెట్రో: మంచి ప్రవర్తనతో క్రైస్తవుడిగా జీవించాలని రెవరెండ్ ఫాదర్ రాజారావు పేర్కొన్నారు. ఒంగోలు సెంట్ థెరిస్సా చర్చిలో నవదిన వేడుకల్లో రెండో రోజు మంగళవారం ।అబద్ధ సాక్ష్యం పలుకక ఉండుట గురించి రాజారావు ఉపన్యాసించారు. వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా సామాజికంగా ఒక వ్యక్తి అబద్ధపు మాటలు మాట్లాడుతూ చెడు పనులు చేస్తూ జీవించటం వలన ఆ వ్యక్తి చెడు ప్రభావం కుటుంబం మీద, సమాజం మీద పడుతుందన్నారు. దేవుని ప్రేమలో ఉండటం వలన మంచి జీవన విధానం తోటి వారి పట్ల ప్రేమ తద్వారా మంచి క్రైస్తవునిగా జీవించేటట్లు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో సెయింట్ తెరిస్సా చర్చి ఫాదర్ డిఎస్ పాల్, అసిస్టెంట్ ఫాదర్ హృదయ రాజ్, ఫాదర్ జయన్న, క్రైస్తవులు, ప్రజలు పాల్గొన్నారు

గాయత్రీ దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం



హరిహరక్షేత్రంలో అమ్మవారికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

చీమకుర్తి: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా మంగళవారం చీమకుర్తిలోని హరిహర క్షేత్రంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పంచామృతాభిషేకాలతో అమ్మవారికి చక్రార్చన చేశారు. ఆలయ ట్రస్ట్ నిర్వాహకులైన మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు అమ్మ వారికి 108 కేజీల పసుపుతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలతో కుంకుమార్చన, లలిత సహస్రనామార్చన చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. చీమకుర్తి ఇసుకవాగులోని సాక్షి రామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని స్థానిక అర్చకులు గాయత్రీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం భక్తులు కుంకుమార్చన నిర్వహించారు.



మంచుకొండల మధ్య గాయత్రీదేవిగా దర్శనమిస్తున్న లాయరుపేట సాయిబాబా ఆలయంలోని రాజరాజేశ్వరీదేవి అమ్మవారు



మంగమూరు రోడ్డు గాయత్రి మందిరంలో సామూహిక కుంకుమార్చలో మహిళలు



బాలాజీరావుపేట కనకదుర్గాదేవి పల్లకీ సేవలో భక్తులు

వేద స్వరూపిణీ.. గాయత్రిదేవి

- రెండోరోజు గాయత్రిదేవిగా అమ్మవారి దర్శనం

ఒంగోలు మెట్రో: సకలవేద స్వరూపిణి గాయత్రి దేవి. సకలమంత్ర సిద్ధి, జ్ఞానం, తేజస్సు గాయత్రిమాత దర్శనంతో కలుగుతాయని భక్తుల ప్రగాడ నమ్మకం. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నగరంలోని ఒంగోలు మంగమూరు డొంక గాయత్రి మందిరంలో పంచముఖ గాయత్రి అమ్మవారికి ఉదయం ఆలయ అర్చకులు శ్రీసూక్తంతో పంచామృతాల అభిషేకం సుగంధ పరిమళ ద్రవ్యాలు వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో పుష్పాలంకరణ గావించి ధూపదీప హారతులతో భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అర్చకులు శ్రీచక్రానికి అష్టోత్తర శతనామావళి పూజలు నిర్వహించారు. నగరంలోని వివిధ ఆలయాల్లో గాయత్రి అమ్మవారి దర్శనం కోసం ఉదయం నుంచి భక్తులు క్యూ లైన్‌లో బారులు తీరారు. సాయంత్రం అమ్మవారి ఆలయాల్లో సామూహిక కుంకుమార్చనలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సంతపేట సాయిబాబా ఆలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

కార్మికులను బానిసలుగా మారుస్తున్న ప్రభుత్వం



నిరసన వ్యక్తం చేస్తున్న ఇండిపెండెంట్, ఎస్‌డీపీఐ నాయకులు



చీమకుర్తిలో నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ఒంగోలు సిటీ: రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విధానాలకు దాసోహమౌతుందని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను తుంగలో తొక్కి కార్మిక హక్కులను కాలరాస్తుందని ఇండిపెండెంట్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం తెలిపారు. మంగళవారం ఒంగోలు నగరం లోని మూడు బొమ్మల సెంటర్లో ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా కేంద్ర రాష్ట్ర ప్రజావిధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుందరం మాట్లాడుతూ ఎనిమిది గంటల పని విధానాన్ని కాదని 13గంటలు చేయడంలో అంతర్యం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. ఐఎల్‌పీజిల అధ్యక్షుడు కట్ట వరప్రసాద్ మాట్లాడుతూ కార్మిక పనిగంటలను పెంచడం కూటమి ప్రభుత్వ అవివేకమని, ఈ విధానాల ద్వారా కార్మికులు వెట్టిచాకిరి బలిపోతారన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అబ్దుల్ సత్తార్, ఐఎల్‌పీరాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం, జిల్లా అధ్యక్షుడు కట్ట వరప్రసాద్, దళిత నాయకులు కార్తీక్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఖాజావలి, తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: కార్మికుల పనిగంటలను 8 నుంచి 10, 13 గంటలకు పెంచి వారిని కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా చేయటమేనని సీఐటీయూ సంఘం జిల్లా నాయకులు కాలం సుబ్బారావు, పల్లాపల్లి ఆంజనేయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో కార్మికుల పనిగంటలను 8 నుంచి 10, 13 గంటలకు పెంచుతూ తీర్మానం చేసిన చట్టాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం చీమకుర్తిలోని కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ చేసిన బస్టాండ్‌లో నిరసన వ్యక్తం చేశారు. పనిగంటలు పెంచటం వలన వారి జీవనోపాధిని దెబ్బతీయమేనని, దాని వలన కార్మిక నిరుద్యోగం పెరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులు, ప్రజలు ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటల పెంపు తీర్మానం చట్టాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం



నీతి పద్యాల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న ముఖ్య అతిథులు

కొత్తపట్నం: విద్యార్థుల కోసం సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం బొమ్మిశెట్టి సీతారావమ్మ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సీహెచ్ కోటేశ్వరరావు రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్ పర్సన్ డాక్టర్ చాపల వంశీకృష్ణ, శాంతకుమారి, పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీనివాసరావు తెలుగు నీతి పద్యాల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ.. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కోటేశ్వరరావు సొంత నిధులతో నీతి పద్యాలను ముద్రించి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. గతంలో కూడా వర్ణమాల, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశ్లేషణ పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందించారన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ హరిబాబు, తెలుగు ఉపాధ్యాయుడు నాగమల్లేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ కార్యకర్తకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

ఒంగోలు సిటీ: అనారోగ్యంతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ కార్యకర్తకు పార్టీ శ్రేణులు మంగళవారం ఆర్థిక సాయం అందించారు. జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి మేరుగు నాగార్జున, నాయకుడు దొడ్డ అంజిరెడ్డి ఆదేశాల మేరకు గత మూడు రోజులుగా ప్రైవేటు హాస్పిటల్‌లో బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతున్న ఊదరగుడి విజయ్‌కుమార్‌ని నాయకులు పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం, నిత్యావసరాల సరుకులు అందించారు. కుటుంబ యోగక్షేమాల గురించి బూచేపల్లి, రవిబాబు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు బత్తుల బ్రహ్మానంద రెడ్డిలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబాన్ని పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. నాయకులు వెన్న శివకృష్ణారెడ్డి, కొండూరి నవీన్ కృష్ణారెడ్డి, సయ్యద్ జబీబుల్లా, స్టేట్ పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి, యశ్వంత్, ఇనుగంటి రమణారెడ్డి, కామినేని ఝాన్సీ, యరమల చక్రపాణి పరామర్శించారు.

పొంగిపొర్లుతున్న సంతనూతలపాడు చెరువు



అలుగు పారుతున్న చెరువు

సంతనూతలపాడు(చీమకుర్తి రూరల్): సంతనూతలపాడులోని పెద్ద చెరువు చాలా కాలం తరువాత చెరువు పొంగిపొర్లుతోంది. ఇటీవల చేపలు పట్టడం ద్వారా ఖాళీ అయిన చెరువుకు ఒకపక్క వర్షపు నీరు.. మరోపక్క సాగర్ జలాలు చేరుకోవడం ద్వారా నిండుకుండలా మారింది. ప్రస్తుతం సంతనూతలపాడు పెద్ద చెరువు, చిన్న చెరువులో నీరు పుష్కలంగా ఉంది. అయితే పంచాయతీ వారు ఇకనైనా మండల కేంద్రమైన సంతనూతలపాడులో సక్రమంగా పరిశుభ్రమైన సరఫరా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంతనూతలపాడులోని ప్రధాన పెద్ద చెరువు అలుగు పారటంతో గ్రామస్తులు, మహిళలు ఆనందంతో పరిశీలిస్తున్నారు.

రహదారిపై ఆక్రమణల తొలగింపు



ఆక్రమించి కట్టిన ఇంటిని జేసీబీతో పడగొడుతున్న అధికారులు

మద్దిపాడు: మండలంలోని గుండ్లాపల్లి గ్రామంలో ఉన్న గాంధీజీ విగ్రహం సమీపంలో రహదారిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్న శ్రీనివాసరావు ఇంటిని ఎంపీడీఓ వీ జ్యోతి తొలగించారు. సంవత్సరంపైగా నిర్మాణం మొదలు పెట్టినప్పటి నుంచి గ్రామానికి చెందిన యువకులు రహదారి ఆక్రమణపై పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఎంపీడీఓ ఈ సంవత్సరం జనవరిలో ఆక్రమణను తీసివేసి ఇంటి నిర్మాణం చేసుకోవాలని శ్రీనివాసరావుకు పలుమార్లు నోటీసులు ఇచ్చినా లెక్క చేయలేదు. అలాగే ఇంటి నిర్మాణం చేయడంతో ఎంపీడీఓను మరోమారు యువకులు కలిసిన నేపథ్యంలో ఆమె స్థానిక ఎస్ఐని తీసుకుని ఘటనా స్థలానికి వెళ్లి జేసీబీ సాయంతో తొలగించి పక్కన కాలువ ఏర్పాటు చేశారు. దీనిపై గ్రామానికి చెందిన యువకులు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు.

వ్యర్థాల ట్రీట్‌మెంట్ ప్లాంట్ ప్రారంభం



డంపింగ్ వేస్ట్‌ను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్

చీమకుర్తి: మున్సిపాలిటీలో సంవత్సరాల తరబడి పోగుపడిన డంపింగ్ వేస్ట్‌ను ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా ప్రాసెస్ చేసే యంత్రాన్ని మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గోపురపు రాజ్యలక్ష్మి, కమిషనర్ వై.రామకృష్ణయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. చీమకుర్తిలోని పాటిమీదపాలెంలోనున్న డంపింగ్ యార్డులోని వేస్ట్ మెటీరియల్‌ను గుంటూరు నుంచి తెప్పించిన ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా ప్రాసెస్ చేసి కాలుష్య రహితంగా ఉండే మెత్తటి పౌడర్‌ను తయారు చేయటం ద్వారా డంపింగ్ కాలుష్య నివారణకు మార్గం సుగమం అయిందని మున్సిపల్ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ట్రీట్‌మెంట్ ప్లాంట్ ద్వారా డంపింగ్ వేస్ట్‌ను ఏ విధంగా ప్రాసెస్ చేస్తుందో అధికారులు, నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు, అధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమన్వయకర్తలుగా కార్యదర్శులు ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు సబర్బన్: బంగారు కుటుంబాలకు ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తలుగా వార్డు సచివాలయ కార్యదర్శులు నిలవాలని ఒంగోలు నగర కమిషనర్ కే.వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్ర ప్రాంగణంలో మంగళవారం వార్డు కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర-2047లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ-4 శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమం మాస్టర్ ట్రైనర్స్ రసూల్, గౌస్ బాషా, శ్రీధర్, శివ శంకర్, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

చీమకుర్తి రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి పీ-4 సర్వేపై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. ఎంపీడీవో రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి క్లస్టర్‌లో కూడా నిరుపేదలను గుర్తించి వారిని బంగారు కుటుంబాలలో చేర్చి, వారిని మార్గదర్శులకు అనుసంధానం చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు పద్మ, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో రాఘవేంద్ర

సంతనూతలపాడు (చీమకుర్తి రూరల్): బంగారు కుటుంబాలు ఎంపిక చేసే విధానంలో సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో ప్రసాద్ ప్రత్యేక శిక్షణనిచ్చారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రసాద్ అధ్యక్షతన సచివాలయం సిబ్బందికి పీ-4 బంగారు కుటుంబాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ రవికుమార్, ఎం. వెంకటేశ్వరరావు, కార్యదర్శులు, సర్వేయర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, వెటర్నరీ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అక్రిడిటేషన్ జర్నలిస్టులకు
గుర్తింపు కార్డులు

- ఎస్పీ హర్షవర్ధన్‌రాజు



ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు అభినందనలు తెలుపుతున్న జర్నలిస్టులు

ఒంగోలు సిటీ: జిల్లాలో అక్రిడిటేషన్ ఉన్న జర్నలిస్టులందరికి త్వరలో గుర్తింపు కార్డులు అందజేస్తామని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీని మంగళవారం ఆయన చాంబర్‌లో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ నాయకులు ఎస్పీని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రెస్ స్టిక్కర్ వేసుకొని తిరుగుతున్న ఇతరులపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ.. తిరుపతిలో ఎస్పీగా పని చేసిన సమయంలో జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇచ్చామని, ఇక్కడ కూడా ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ మాజీ అధ్యక్షుడు జీ నాగేశ్వరరావు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షుడు వి.భక్తవత్సలం, కోశాధికారి వి.కోటయ్య, మీడియా ప్రచార కార్యదర్శి ఎల్.రాజు, పి.కిరణ్, ఫైరోజ్ బేగ్ పాల్గొన్నారు.

క్విస్‌లో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్



ప్రదర్శనలో పాల్గొన్న టీమ్‌లు

ఒంగోలు సిటీ: హ్యాకథాన్ వంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని క్విస్ ఇంజినీరింగ్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలోని సీఎస్ సీడీఈ ఆధ్వర్యంలో స్మార్ట్ ఇండియా ఇంటర్నల్ హ్యాకథాన్ నిర్వహించారు. సోమవారం, మంగళవారం రెండు రోజులపాటు ఈ హ్యాకథాన్ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని ప్రతిభను, వ్యవస్థాపక ఆలోచనలను ప్రదర్శించేందుకు ఇలాంటి హ్యాకథాన్‌లు శక్తివంతమైన వేదికను అందిస్తాయని, సృజనాత్మకతతో కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలనే ఆలోచనలను పెంపొందింపచేస్తాయన్నారు.

167 టీమ్‌లు ఈ హ్యాకథాన్‌లో పాల్గొని తమ ప్రాజెక్టులను ప్రదర్శించాయి. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ (ఐఏ) వెబ్‌సైట్‌లో ఇచ్చిన వివిధ సమస్యలపై రిసెర్చ్ చేసి, వాటికి పరిష్కారం తెలుపుతూ వివిధ ప్రాజెక్టులను రూపొందించారు. కార్యక్రమంలో డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారావు, సీఎస్ సీడీఈ డీన్ డాక్టర్ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని డాక్టర్ ధరణి పర్యవేక్షించగా వివిధ విభాగాల హెచ్‌వోడీలు జ్యూరి మెంబర్లుగా వ్యవహరించారు.